నేడు రఘునాథపల్లి మండల సభ

రఘునాథపల్లి, జూన్ 29: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 30న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, ఆయాశాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. మండల పరిషత్ పాలక వర్గానికి ఇదే చివరి సమావేశమని, ఈ నేపథ్యంలో ఆహ్వానితులు అందరూ హాజరుకావాలని కోరారు.

వాస్విక్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝీ

ఒడిశా సీఎంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నరేశ్‌కుమార్

బచ్చన్నపేట, జూన్ 29 : ఒడిశా ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝీని మండలంలోని కట్కూర్‌కు చెందిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేశ్‌కుమార్ శనివారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ దేశ వ్యాప్తంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను మాఝీకి వివరించారు.ఈ సందర్భంగా ఒడిశా సీఎం వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్‌ను అభినందించారు. అనంతరం నరేశ్‌కుమార్ మాట్లాడుతూ సర్పంచ్ నుంచి నేడు సీఎంగా ఎదిగిన మాఝీని ప్రశంసించారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ఫౌండేషన్ చేపట్టే కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తామని ఒడిశా సీఎం హామీ ఇచ్చారు.

చిల్పూరు ఆలయంలో స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, జూన్ 29 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం స్వామివారి వార కల్యాణం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా కొనసాగించారు. హైదరాబాద్‌కు చెందిన దాతలు ఇసుకపల్లి వెంకటేశ్వర్లు-లలితకుమారి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో భాగం లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకునేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచేగాక రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారని తెలిపారు. భక్తులకు ఆలయ పాలక మండలి వసతులు కల్పించిందన్నారు. మాజీ దేవస్థాన డైరెక్టర్ సంగోజు శంకరలక్ష్మీ-మోహన్‌చారి దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణ మాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, రాజశేఖర్, మహేశ్, విశాల్, అజేయ్, కృష్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

RENT/ LEASE

★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలాంకర్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమర్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-00

WANTED TEACHERS

★Wanted Teachers to teach 3rd to 6th Classes Social and 4th to 8th Classes Computers. VIGNAN HIGH SCHOOL, Dharmaram, Cell: 9441997597, 8341599333.
NTW-6504

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11679

WANTED

★Wanted Pharmacy Manager, Pharmacists, HR Manager (with Hosp Exp), PRE, Front Office Executives, Financial counsellor, Floor Manager, Nursing staff, (GNM B.sc Nur) for a reputed Hospitial. Cont.: 7337313271, 9949499959.
NTW-14482

★Corel Draw, Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

CHANGE OF NAME

★I, SHARMIN SHAMSHUDDIN DHANANI, R/o. 8-9-183, Polavari street, Sadashiva Nilayam, Warangal, Telangana. Changed My Name as SHARMIN DHANANI.
NT-327672

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఉద్యోగ విరమణ చేస్తున్న ఆంజనేయరాజును సన్మానిస్తున్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా

రవీందర్‌రెడ్డిని సన్మానిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి రాము

అంకితభావంతో సేవలందిస్తేనే గుర్తింపు

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా
- ఉద్యోగ విరమణ పొందిన డీఐఈవో అంజయనేరాజుకు ఘన సన్మానం

జనగామ చౌరస్తా, జూన్ 29 : ప్రభుత్వ ఉద్యోగులకు విధులపట్ల అంకిత భావమే ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఉద్యోగ విరమణ పొందిన జిల్లా ఇంటర్ విద్య అధికారి కే ఆంజనేయరాజు, స్టాటిస్టికల్ అధికారి జితేందర్‌రెడ్డిని కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూ వారి మన్ననలు పొందడంతో పాటు సహోద్యోగులకు మార్గదర్శకులుగా నిలిచే అవకాశం కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే లభిస్తుందన్నారు. ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికే కానీ, మనసుకు కాదన్నారు. భవిష్యత్‌లోనూ సమాజ సేవలో ఉద్యోగ విరమణ చేసిన ఆంజనేయరాజు, జితేందర్‌రెడ్డి తమవంతు బాధ్యతలు నిర్వహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రవీందర్‌రెడ్డి సేవలు మరువలేనివి : డీఈవో

లింగాలఘనపురం : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు, ఉద్యోగ విరమణ సహజమని, కానీ ప్రజలకు తమవంతు సేవలందిస్తేనే సరైన గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు. శనివారం మండలంలోని నెల్లుట్లలో గెజిటెడ్ హెచ్ఎం ఈదునూరి రవీందర్‌రెడ్డి ఉద్యోగ విరమణ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన రాము మాట్లాడుతూ రవీందర్‌రెడ్డి విద్యారంగానికి ఎనలేని సేవలు అందించారన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రవీందర్‌రెడ్డిని గుర్తు పెట్టుకుంటారన్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా సేవాభావంతో బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలందిస్తే ప్రజలు తప్పక గుర్తిస్తారన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి వారి శక్తిమేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఇందుకోసం ఉద్యోగులందరూ తమతమ శాఖల్లో మరిన్ని సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ లింగారెడ్డి, నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి, శ్రీలత, సమ్మక్క, కదీర్, రవికిరణ్, చంద్రబాను, ఇంద్రసేనారెడ్డి, కొత్తకొండ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

3న జనగామలో జాబ్ మేళా

జనగామ చౌరస్తా, జూన్ 29 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు వచ్చే నెల 3న ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి సీహెచ్ ఉమారాణి తెలిపారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లో బీఎస్సీ కెమిస్ట్రీ, బీకాం, బీఏ డిగ్రీ చేసిన వారికి జూనియర్ కెమిస్ట్ (ప్రొడక్షన్) పోస్టులు 50, ఎంఎస్సీ ఇన్ ఆర్గానిక్, అనలాటికల్, అప్లయిడ్, ఇంటిగ్రేటెడ్, ఇనార్గానిక్, జనరల్ కెమిస్ట్రీ చదివిన వారికి జూనియర్ ఆఫీసర్ పోస్టులు 20, ఐటీఐ ఫిట్టర్/డిప్లొమా ఇన్ మెకానికల్ చేసిన వారికి జూనియర్ టెక్నీషియన్ (మెయింటెనెన్స్) పోస్టులు 30 ఖాళీగా ఉన్నట్లుగా ఆమె పేర్కొన్నారు. 18 నుంచి 27 ఏళ్లలోపు వయసున్న అభ్యర్థులు మాత్రమే ఈ పోస్టులకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు కలెక్టరేట్‌లో జరిగే జాబ్ మేళాకు తమ బయోడేటా, విద్యార్హత ఒరిజినల్స్, జిరాక్స్ సర్టిఫికెట్లు, కలర్ పాస్ ఫోటోలతో సహా హాజరుకావాలని ఉమారాణి సూచించారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న వెంకట్‌రెడ్డి

క్రీడా పాఠశాలకు ముగిసిన ఎంపిక పోటీలు

జనగామ చౌరస్తా, జూన్ 29 : హైదరాబాద్‌లోని రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాలకు శనివారం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ముగిశాయి. జిల్లా నలుమూలల నుంచి బాలబాలికలు హాజరయ్యారు. 30 మీటర్స్ ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బోర్డు జంప్, 800 మీటర్స్ రన్నింగ్, షటిల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ నిర్వహించినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి బీ వెంకట్‌రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు జూలై 7న హైదరాబాద్‌లోని హకీంపేట్ క్రీడా పాఠశాలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలకు పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ నరేందర్, పీఈటీలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చక్రపాణి

కాంగ్రెస్ హామీలు అమలు చేయకుంటే ఆందోళన

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 29 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆసరా లబ్ధిదారుల పింఛన్ల మొత్తాన్ని పెంచాలని, లేకుంటే ఆందోళన కొనసాగిస్తామని పలువురు స్పష్టం చేశారు. శనివారం మడలంలోని సముద్రాలలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల కార్యదర్శి ఈగ చక్రపాణి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు దివ్యాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళల పింఛన్ల మొత్తం పెంచుతామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు ఆ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపర్చినా నేటికీ అమలు చేయడం లేదదని చక్రపాణి విమర్శించారు. ఏపీలో ఇటీవల అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లదారుల పెన్షన్ మొత్తాన్ని పెంచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ఆందోళన కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

- సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ నవీన్‌మిట్టల్
- జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్

వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, అధికారులు

జనగామ చౌరస్తా, జూన్ 29 : సీఎం ప్రజావాణిలో అందిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సీసీఎల్ఏ ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణితోపాటు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై సమీక్షించాలని నవీన్‌మిట్టల్ సూచించారు. జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలో మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ధరణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లోగా పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆదేశించారు. దరఖాస్తు ప్రక్రియలో సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లను స్పష్టంగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దన్నారు. పెండింగ్ దరఖాస్తుల డేటా కరెక్షన్స్, కోర్టు కేసులు, మ్యుటేషన్ తదితర మాడ్యుల్స్‌ను పరిష్కరించి, వెంటనే డిస్పోజ్ చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, ఆయా మండలాల తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏవో రవీందర్, ఏకే మన్సూరీ, ఈడీఎం దుర్గారావు పాల్గొన్నారు.

గుడిసెవాసులందరికీ ఇళ్ల స్థలాల పట్టాలివ్వాలి

గుడిసెవాసులతో కలిసి మాట్లాడుతున్న విజేందర్

బచ్చన్నపేట, జూన్ 29 : మండలంలోని చిన్నరామన్‌చర్ల శివారు గోపాల్‌నగర్‌లో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 174లో గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం మండల ఇన్‌చార్జి చుంచు విజేందర్ కోరారు. శనివారం ఆయన గుడిసెవాసులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహాలు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని విజేందర్ కోరారు. సొంతిళ్లు లేక అద్దె ఇంట్లో కాలం వెల్లదీస్తున్న పేదలకు సైతం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెల్లంకొండ వెంకటేశ్, పర్వతం నర్సింహులు, బాలరాజు, వెంకటవ్వ, రాజవ్వ, మమత, శోభ, సౌందర్య, హంసవ్వ, బుచ్చవ్వ, శైలజ, కనకయ్య, బాలరాజు పాల్గొన్నారు.

నీట్ పరీక్షతోపాటు ఎన్టీఏను రద్దు చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యా పరిరక్షణ కమిటీ బాధ్యులు

జనగామ చౌరస్తా, జూన్ 29 : నీట్ పరీక్షతో పాటు ఎన్‌టీఏ సంస్థను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ విషయమై కలెక్టరేట్ ఏవో రవీందర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యుడు డీ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో పరీక్షల నిర్వహణ అనేది మూల స్తంభం అన్నారు. అది విశ్వసనీయతను కోల్పోతే మొత్తం విద్యా వ్యవస్థ కూలిపోతుందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో నీట్ పరీక్ష విశ్వసనీయతను కోల్పోయిందని పేర్కొన్నారు. 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. పరీక్ష పత్రాలను డబ్బులకు విక్రయించి లీక్ చేశారని ఆయన ఆరోపించారు. జవాబులు రాయని దాదాపు 50 వేల మంది విద్యార్థులకు ఎన్‌టీఏ అధికారులు మార్కులు ఇచ్చినట్లు తెలిపారు. ఫలితంగా ఎన్నడూలేని విధంగా 67 మంది విద్యార్థులకు మొదటి ర్యాంకు వచ్చిందని పేర్కొన్నారు. అవకతవలకు ఆస్కారం కల్పించిన నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగానే పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకు, యూనివర్సిటీలకు అప్పగించాలని కోరారు. కేంద్రీకృత పరీక్ష విధానాలకు కారణమైన జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించి, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఒక విద్యా విధానాన్ని తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీ లక్ష్మయ్య, చొక్కయ్య, రాజు, దివాకర్‌రెడ్డి, రాజారెడ్డి, లక్ష్మణ్, వసంత, ఉమాదేవి, శ్రీనివాసాచారి, ఆంజనేయచారి పాల్గొన్నారు.

పలుచోట్ల వ్యవసాయ పంపుసెట్ల కేబుల్ చోరీ

దుండగులు వ్యవసాయ పంపుసెట్ల కేబుల్‌ను కాల్చిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న రైతులు

రఘునాథపల్లి, జూన్ 29: మండలంలోని పలు గ్రామాల్లో కొద్ది రోజులుగా వ్యవసాయ బావుల వద్ద వరుసగా చోరీలు జరుగుతున్నాయి. ప్రధానంగా కేబుల్ వైర్‌ను కట్ చేస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కోమల్ల, రఘునాథపల్లి, వెంక టాయపాలెంలో ఇటీవల గుర్తు తెలియని దుండగులు కేబుల్‌ను చోరీ చేశారు. దీనిని మరిచిపోక ముందే శనివారం తెల్లవారు జామున గోవర్ధనగిరిలో 15 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయ పంపుసెట్ల వద్ద బోరు వైర్లను దుడంగులు కట్ చేశారు. కేబుల్ కాల్చి కాపర్ వైర్‌ను దుండగులు చోరీ చేశారు. చోరీలు జరిగిన గ్రామాలు పోలీసు స్టేషన్‌కు సమీపంలో ఉన్నప్పటికీ దుండగులు మోటర్ల కేబుల్‌ను ఎత్తుకెళ్తున్నారు. దీనిపై పలువురు రైతులు మాట్లాడుతూ వర్షాకాలం సమీపించడంతో ఇప్పటికే ఆరుతడి పంటలు సాగుచేసుకొని వరి నార్లు పోశామన్నారు. పొలం దున్నె సమయంలో గుర్తు తెలియన దుండగులు కేబుల్ వైర్ స్టాటర్ నుంచి మోటర్ వరకు కేబుల్ వైర్ కట్ చేయడంతో వాటికి మరమ్మతులు చేసేందుకు ఒక్కో రైతుకు రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఖర్చవుతున్నది. దీనిపై పోలీసులు పరిశీలించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి దుండగులు గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

రామప్పను సందర్శించిన శ్రీలంక దేశస్తులు

వెంకటాపూర్, జూన్ 29 : రామప్ప దేవాలయాన్ని శనివారం 30 మంది శ్రీలంక దేశస్తులు సందర్శించారు. హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న అధికారులు, జర్నలిస్టులు శిక్షణలో భాగంగా రామప్ప దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కాకతీయల చరిత్ర, ఆలయ శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ వారికి వివరించారు. వారి వెంట ఎంసీహెచ్ఆర్‌డీ అధికారులు సురేశ్, రవి, టూరిజం, దేవాదాయ, పురావస్తు, ఎంసీహెచ్ఆర్‌డీ సిబ్బంది ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పాలకుర్తి, జూన్ 29: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హాస్టల్ విద్యార్థులకు ఆహార పదార్థాలను పరిశుభ్రత ప్రదేశంలో వడ్డించాలన్నారు. ఈగలు, దోమలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజలు ఇంటి పరిసరాలతోపాటు వ్యక్తిగత పరిశుభత్ర పాటించాలని కోరారు. అనారోగ్య సమస్యలుంటే వెంటనే సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని రవిరాథోడ్ ప్రజలకు సూచించారు.

చిన్నారుల ఎత్తు, బరువు నమోదు చేస్తున్న అధికారులు

చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలి

నర్మెట, జూన్ 29 : బలహీనంగా ఉన్న చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీతాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్లలోపు పిల్లల బరువు, ఎత్తు తూకం వేసి నమోదు చేశారు. ఈ సందర్భంగా వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి బలహీనంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శోభ, విజయలక్ష్మి, స్వరూపరాణి, సృజన, రజిత, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ ఇస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

బచ్చన్నపేట, జూన్ 29 : మండలంలోని కట్కూరుకు చెందిన దూసరి కనకయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.2.50 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేసింది. దీనికి సంబంధించిన చెక్కును కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ శనివారం అందించారు. వైద్య ఖర్చులకు పెద్ద మొత్తంలో సాయం అవసరం కావడంతో సమాచారం తెలుసుకున్న కిరణ్‌కుమార్‌గౌడ్ మంత్రి కొండా సురేఖకు వివరించి రూ.2.50 లక్షలు మంజూరు చేయించారని బాధితుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిడిగొండ శ్రీనివాస్, కోడూరి మహాత్మాచారి, కమలాకర్, అభిగౌడ్, ఓజాలు, భిక్షపతి,శ్రీనివాస్, రాజయ్య, అయ్యాలం, గోపాల్, రాజు, రవి, వెంకటాచారి, చంద్ర, సంజయ్ , నంద, గణేశ్, భాను, ఆంజనేయులు, ఆఖిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

నర్సింహులు (ఫైల్)

రఘునాథపల్లి, జూన్ 29: గుండెపోటుతో ఆటోడ్రైవర్ మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పూదారి నర్సింహులు (32) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి భోజనం అనంతరం నిద్రించగా రాత్రి 2 గంటల సమయంలో చాతిలో నొప్పి వస్తున్నదని కుటుంబసభ్యులకు తెలిపాడు. దీంతో బాధితుడిని వెంటనే చికిత్స నిమిత్తం జనగామలోని దవాఖానకు తరలించగా వైద్యులు పరీక్షిస్తుండగానే మృతి చెందాడు. ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయింది.

ఆర్థిక సాయం అందిస్తున్న యూత్ నాయకులు

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

తరిగొప్పుల, జూన్ 29 : మండలంలోని అక్కరాజుపల్లికి చెందిన బావండ్లపల్లి ఉప్పలమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న రెయిన్‌బో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం రాజు శనివారం మృతిరాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జొన్నగోని రవీందర్‌గౌడ్, బోగం అనూప్, అక్తర్ పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న రెవెన్యూ సిబ్బంది

జడ్చర్ల ఎమ్మెల్యే వ్యాఖ్యలపై నిరసన

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 29 : మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ఎమ్మెల్యే మండల గిర్దావర్‌పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలో రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అక్కడి తహసీల్దార్ కార్యాలయంలోకి వె